ఆంధ్రపత్రిక

The Andhra Patrika, Madras, } Regd No M. 1118, Vol. 34 No. 191 SATURDAY 1st NOVEMBER 1947 వెల ఒకఅణా {Founder: K. Nageswara Rao

కాశ్మీర్‌లో పాకిస్థాన్ సాయుధ దుండగీళ్ల మూకలపై భారతప్రభుత్వ విమానాల అగ్నివర్షం

అదనపు సేనలు, పేరాషూట్ దళాలతో ఢిల్లీనుంచి శ్రీనగర్‌కు విమానాల ప్రయాణం

"కాశ్మీర్ పై దాడి వెడలే సాయుధ మూకలకు దారి ఇవ్వకూడదు"

పాకిస్థాన్‌కు ఇండియా ప్రభుత్వ సూచన

పాకిస్థాన్‌పై కక్ష కొద్దీ జోక్యం కలిగించుకోలేదని స్పష్టీకరణ



న్యూఢిల్లీ, అక్టోబరు 30: కాశ్మీరు సంస్థానంపై దాడివెడలె సాయుధ మూకలకు, పాకిస్థాన్ భూభాగంగుండా సంస్థానంలో ప్రవేశించడానికి దారివివ్వకుండా, కాశ్మీరు క్లిష్టపరిస్థితి సత్వరము సమరసంగా పరిష్కార మవడానికి తోడ్పడవలసిందని పాకిస్థాన్ ప్రభుత్వాన్ని ఇండియా ప్రభుత్వం ... అడిగింది. ఈ విషయం, యివ్వాళ కాశ్మీరు పరిస్థితిని వివరిస్తూ ఇండియా ప్రభుత్వం చేసిన ప్రకటనలో వెల్లడింపబడింది. మానవజాతికి, శాంతి భద్రతలకు పరమశత్రువులైన దుండగుల దాడులకు బలికాకుండా కాశ్మీరును రక్షించేందుకు ఇండియా ప్రభుత్వం సైనికసహాయం చేయడం, పాకిస్థాన్‌పై కక్షతో గాదని, పాకిస్థాన్‌తో ఎల్లప్పుడూ స్నేహభావంతో మెలగాలనే ఇండియా ఆకాంక్ష అని యీ ప్రకటనలో స్పష్టీకరింపబడింది.

ప్రకటన పూర్తిపాఠం

కాశ్మీర్ సంస్థానంలోని జమ్మూ రాష్ట్రంలో కదముటికగా పొరుగు ... సంస్థాన భూభాగంలో ...

పాకిస్థాన్ అతి విపత్కర స్థితిలో చిక్కుకొన్నదని జిన్నా విలాపం

లాహోరు సభలో ప్రసంగం



లాహోర్, అక్టోబరు 30: "మన మీనాడు అనమాన ... కష్టపరంపరయందు చిక్కుకొని యున్నాము; రానున్న కీడునెరిగి పరితాపము నొందుచున్నాము; కాని భగవంతుని కృపవలన, ధైర్యసాహసములతో ఈ కష్టములనుండి గట్టెక్కగలమని నేను పూర్తిగా చెప్పగలను". అని కాయిదే అజాం మహమ్మదాలీ జిన్నా, లాహోర్ విశ్వవిద్యాలయపు ఆవరణలో ఈ రోజు ఉపన్యసిస్తూ అన్నాడు.

పాకిస్థాన్ స్థాపనానంతరం జిన్నా లాహోర్‌లో బహిరంగసభలో ఉపన్యసించటం ఇదే ప్రథమం. ...

కాశ్మీర్ క్లిష్టసమస్య యెడల బ్రిటిష్ ప్రభుత్వ శ్రద్ధ

నేడో రేపో నెహ్రూ, జిన్నాల సమావేశం జరుగవచ్చునని కామన్సులో నోయెల్‌బేకర్ సూచన

లండన్, అక్టోబరు 30: ...

బారాముల్లా సమీపంలో దురాక్రమణపరులకు విపరీత నష్టాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 30: కాశ్మీర్ పరిస్థితి గురించి భారత ప్రభుత్వ రక్షణశాఖ ఈ దిగువ ప్రకటన చేసింది. సంస్థానంపైకి దండెత్తివచ్చిన దుండగుల మూకలనుండి ప్రజలను సంరక్షించవలసిందిగా జమ్మూ కాశ్మీర్ మహారాజా అక్టోబరు 26 వ తేదీన చేసిన విజ్ఞాపనను అనుసరించి, భారత ప్రభుత్వం అక్టోబరు 27 వ తేదీన రాయల్ ఇండియన్ వైమానిక దళాన్ని, ... లెఫ్టినెంట్ కల్నల్ డి. ఆర్. రాయ్ నాయకత్వాన కొన్ని సైనికదళాలను శ్రీనగరుకు పంపింది.

ఆక్టోబరు నుంచి వంపిన ప్రథమ సైనిక దళం శ్రీనగరులో దిగగానే విమానాశ్రయం చుట్టూ ... రక్షణ ఏర్పాటుచేసి, దుండగులను ఎదుర్కొనడానికి బారాముల్లాకు సాగిపోయినవి. ఇంతలో దురాక్రమణదారులు బారాముల్లాను కూడా చేదక్కించుకొన్నారని వర్తమానం వచ్చింది. అప్పటికి ... లెఫ్టినెంట్ కల్నల్ రాయ్ ... 28 వ తేదీ ప్రొద్దున్నే దాడి ప్రారంభం అయింది.



(8 వ పేజీ చూడుడు)

ఇండియా యూనియన్‌లో కాశ్మీర్ చేరికను పాకిస్థాన్ గుర్తించదట

జిన్నా ప్రభుత్వ ప్రకటన

ప్రజాభిప్రాయ నిర్ణయానికి పెట్టినషరతుచివరకు నిరుపయోగంగా పరిణమిస్తుందని ఆక్షేపణ

లాహోరు, అక్టోబరు 30: "ఇండియా యూనియన్‌లో కాశ్మీరు సంస్థాన ప్రవేశాన్ని పాకిస్థాన్ ప్రభుత్వం గుర్తించదు. కాశ్మీరు సంస్థాన మిలాఖతు కేవలం కృత్రిమంతోటి, హింసతోటి కూడుకొన్న పనేనని పాకిస్థాన్ ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది," అని కాశ్మీరు పరిస్థితిపై తమ వైఖరిని వెల్లడిస్తూ పాకిస్థాన్ ప్రభుత్వం నేటి రాత్రి ఒక ప్రకటన చేసింది.

... ఆకర్షణీయంగా కల్పించినా ప్రజలను మోసం చేయడానికి యిది సంకల్పింపబడిందనీ, యిది ఆచరణలో అసాధ్యమైనందుకు ... యీ ప్రకటనలో పాకిస్థాన్ ప్రభుత్వం విమర్శించింది.

తమ యిష్టంవచ్చినట్లు నిర్భయంగా వ్యవహరించడానికి ఇండియా ప్రభుత్వానికి వీలు కల్పిస్తే, ఇప్పటికే సైన్యాలను పంపి కాశ్మీరును ఆక్రమించుకోగలిగిన అవకాశాన్ని పూర్తిగా స్వార్థానికి వినియోగించుకొంటుంది. ప్రజాభీష్టాన్ని వ్యక్తంచేసే షరతు ... మృగతృష్ణగా పరిణమిస్తుంది."

ప్రకటన పూర్తి పాఠం

"కాశ్మీర్ సంస్థానం ఇండియా యూనియన్‌లో ప్రవేశించడం ..."

(8 వ పేజీ చూడుడు)

కొరియాకు సత్వర స్వాతంత్ర్యం అవసరమని ఇండియా ప్రతినిధి హెచ్చరిక

లేక్ సక్సెస్, అక్టోబరు 30: "కొరియన్ ప్రతినిధులు ... కొరియాకు స్వాతంత్ర్యం ఇచ్చే ఏర్పాటు చేయాలి" అని ... ఇండియా ప్రతినిధి బి. శివరావు ... ఉద్ఘాటించాడు.

(8 వ పేజీ చూడుడు)

ఇండియాపాకిస్థానులనుంచి లక్షలాది కాందిశీకుల మహాప్రస్థానం

న్యూఢిల్లీ, అక్టోబరు 30: ...

(8 వ పేజీ చూడుడు)

ఇండియా ప్రభుత్వ విమానాల విహారం

న్యూఢిల్లీ, అక్టోబరు 30: ...

(8 వ పేజీ చూడుడు)

గంటల పంచాంగము

సర్వజిత్ సం॥ ఆశ్వ॥ బ॥ తృతీయ 1947 సం॥ నవంబరు 1 శనివారం తిథి రా 8 34 రో రా 12 6 వర్జ్యం ప 4-32 ల 6 3 ఘ.

బ॥ చవితి నవంబరు 2 ఆదివారం తిథి చవితి సా 6-24 మృ రా 10 39 శే వర్జ్యం 6 51 ఘ,

ఆంధ్రపత్రిక

సర్వజిత్ సం॥ ఆశ్వ॥ బ॥ తృతీయ శనివారము.

జినీవా నిర్ణయం

ఏప్రిల్ మాసము 10 వ తేదీన జినీవాలో ప్రారంభమైన ప్రపంచ వాణిజ్యసభ ఫలప్రదముగ మొన్నటిదినము ముగిసినది. నవ శాస్త్ర ప్రపంచశాంతికై కృషి చేయువారందరికి సంతోషదాయకమైన దనుటకు సందేహము లేదు. కనీసము ఆర్థిక వాణిజ్య రంగములందు ప్రపంచమందలి ప్రధాన రాజ్యములు పరస్పరము సహకరించుటకు ఒడంబడుటవల్లన సంగ్రామ హేతువులలో ఒకటి తొలగిపోయెనని చెప్పవచ్చును. ప్రథమ ప్రపంచ సంగ్రామానంతరము కూడ బ్రిటన్, అమెరికాల ప్రోత్సాహముపై పారిస్‌లో ఇట్టి సమావేశమే ఒకటి జరిగెను. కాని ప్రధాన విషయములందు బ్రిటన్, అమెరికా ప్రతినిధివర్గముల కు సమాధానము కుదరనందున పారిస్ సమావేశము యుద్ధానంతరమేర్పడిన ప్రధానసమస్యల పరిష్కరింపలేక పోయెను. ఈ సమావేశ వైఫల్యమే ప్రపంచార్థిక మాంద్యమునకు దారితీసెను. వ్యాపారాది విషయము లందు బ్రిటన్ ప్రత్యేక సామ్రాజ్యాభిమాన పద్ధతుల ననుసరింపవలసి వచ్చెను. ఓటావా ఒడంబడిక వంటి ప్రత్యేక వాణిజ్య ఒడంబడికలు అవసరమయ్యెను. స్వీయపరిశ్రమల రక్షణకు వివిధ దేశములు పరదేశ వస్తువులపై విపరీత సుంకముల విధించుట జరిగెను.

ప్రథమ ప్రపంచ సంగ్రామానంతర మేర్పడిన ఆర్థిక మాంద్యమునుండి ప్రపంచము పూర్తిగ కోలుకొనుటకు మరొక సంగ్రామము అవసరమయ్యెను. ఆ సంగ్రామానంతరము ప్రముఖ పారిశ్రామిక దేశము లనుసరించిన ఆర్థిక వ్యాపార విధానములే ద్వితీయ ప్రపంచ సంగ్రామమునకు దారితీసినవనుట నిస్సందేహము. జినీవా సమావేశ ఫలితములు సుంకముల విషయమున వివిధ దేశములకు కుదిరిన ఒడంబడికలు చరిత్ర పునరావృత్తమును నివారింపగలవని ఆశింపవచ్చును. ఆరు సంవత్సరముల క్రితము అప్పటి అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్టు, బ్రిటన్ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ కలసి ప్రకటించిన అట్లాంటిక్ ప్రణాళిక సూత్రముల ననుసరించియే జినీవా వాణిజ్య ఒడంబడిక జరిగినదని చెప్పవచ్చును. ప్రపంచార్థిక చరిత్రలో ఇది చాల ప్రధానమైన చరిత్రాత్మకమైన ఘటన యని అధ్యక్షత వహించిన బెల్జియం ప్రతినిధి మాక్సు సూయెన్సు ప్రకటించెను. ఈ ఒడంబడికవల్ల ఏ దేశము స్వీయ పరిశ్రమల రక్షణార్థము సుంకములను ఇతర దేశముల వస్తువులపై విధింప వీలుండదు. జినీవా ఒడంబడిక వివరములు ఈమాసము 18 వరకు ప్రకటితము కావని సమావేశానంతరము వెలువడిన అధికార ప్రకటన తెలుపుచున్నది. వివరములు పూర్తిగ బహిరంగము కాక ఒడంబడిక ప్రయోజనముల గురించి ఇదమిత్థముగ తెలుపుట భారత ప్రతినిధివర్గ సభ్యుడు ప్రకటించినట్లు, సాధ్యము కాకున్నను ఈ ఒడంబడికవల్ల అన్ని దేశములకు ఇతోధిక ప్రయోజనములు కలుగగలవని మాత్రము ఆశింపవచ్చును.

పారిశ్రామికముగ వెనుకబడియున్న ఆసియాదేశముల అభివృద్ధికి ఇందువల్ల కొన్ని ప్రతిబంధకము లేర్పడవచ్చును. జినివా సమావేశము ప్రారంభమైనపుడే భారతప్రభుత్వ మీ విషయమును స్పష్టము చేసెను. జినివా ఒడంబడిక ఈ ప్రధాన విషయమును గుర్తించియున్నదని విశ్వసించుచున్నాము. అట్లుగాని పక్షమున ఈ ఒడంబడిక, ఈ సమావేశ లక్ష్యములు పూర్తిగ సిద్ధింపవు.

ఈ సమావేశమున కుదిరిన ఒడంబడికల పురస్కరించుకొని హవానాలో ఈ మాసాంతమున ఐక్యరాజ్య సమావేశము జరుగనున్నది. అప్పుడే ఈ సమావేశమున రష్యా, రష్యా ఆశ్రిత రాజ్యములు, అబిసీనియా, సౌది అరేబియా, యెమెన్ దేశములు ఈ హవానా సమావేశమునందు పాల్గొనవని ప్రకటించెను. రష్యా సహాయ నిరాకరణమంత శుభసూచకముగాదు. ఇతర అగ్ర రాజ్యములన్నియు ఈ సమావేశమున పాల్గొన సమ్మతించినవి. భారత దేశముకూడ ఈ సమావేశమున పాల్గొన సమ్మతించినది. హవానా సమావేశమున చర్చకు రాగల ప్రణాళికయందు పారిశ్రామికముగ వెనుకబడియున్న దేశములకు ప్రోత్సాహమిచ్చుటను గురించి ప్రత్యేక మగు అంశములున్నవి. అందువలన ఈ సమావేశము భారత దేశమునకు కొంతవరకు ప్రయోజనకరముగనే యుండవచ్చును. ఈ ప్రణాళికను పరిశీలించుటకు భారతప్రభుత్వము ప్రముఖ ఆర్థిక పారిశ్రామిక వేత్తల నీ హవానా సమావేశమునకు పంపుచున్నది. అంతర్జాతీయ వాణిజ్యసభ సఫలత కు దోహదమిచ్చి భారతపరిశ్రమాభివృద్ధికి అనుకూలముగ నుండునట్టి నిర్ణయములనే ఈ సమావేశము చేయునని ఆశించుచున్నాము.

కాశ్మీర్లో ప్రజాప్రభుత్వ స్థాపన సన్నాహం

త్వరలో అధికార ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 30: కాశ్మీర్‌లో బాధ్యతాయుత ప్రభుత్వం స్థాపితమైనట్లు త్వరలో ఒక ప్రకటన వెలువడగలదు. సంస్థానంలో జాతీయోద్యమానికి నాయకుడైన షేక్ అబ్దుల్లా ప్రధానామాత్యపదవిని నిర్వహిస్తారు. పూర్వ అభివృద్ధిశాఖామంత్రి యున్నూ, నేషనల్ కాన్ఫరెన్సు సభ్యుడున్నూ అయిన మీర్జా అఫ్జల్ బేగ్, జి. ఎమ్. సాదిక్, శ్యామలాల్ సరఫ్, గులామ్ మహమ్మద్ బక్షీగారలు మంత్రివర్గ సభ్యులుగా ఉంటారని తెలుస్తున్నది. గులామ్ మహమ్మద్ బక్షీ ఇటీవల ప్రతిఘటనోద్యమంలో చాలా ప్రధానపాత్ర వహించాడు. పైజెప్పిన నలుగురు కాశ్మీరు ప్రతినిధులు. జమ్మూకు ప్రతినిధులుగా ఇంకా ఇద్దరు ముస్లిం మంత్రివర్గంలోకి తీసుకుంటారనీ, ఈ మిగతా మంత్రులను కూడా త్వరలోనే ఎంచుకోడం జరుగుతుందనీ తెలుస్తున్నది.

కాశ్మీర్ పరిస్థితి అదుపులోకి వచ్చిందనీ, విమానాలమీద కాశ్మీర్‌లో నిరంతరాయంగా ప్రవేశిస్తున్న ఇండియన్ యూనియన్ సైనికవాహిని శాంతిభద్రతలను అతికాలంలోనే పునః స్థాపించగలదనీ, దాడిగా వచ్చిన వర్తమానాలకల్ల తెలుస్తున్నది. దాడిచేస్తున్న దుండగులపై యూనియన్ సైన్యాలు చేస్తున్న దాడులు భారత ప్రభుత్వ సైనికుల విజయాలకు వదులు ఒత్తిడి ఏర్పడుతున్నదని తెలుస్తున్నది.

మొయిన్ నవాజ్ జంగ్ — మహ్మద్ అబ్దుర్ రహీం సాహెబ్ — శ్రీ పింగళి వెంకట్రామారెడ్డి

పాత ముసాయిదాపై కొత్తగా చర్చలు

ఢిల్లీకి హైదరాబాదు ప్రతినిధివర్గ ప్రయాణం

ఈ నూతన రాయబారం వల్ల ప్రయోజనం ఉండదని నిజాం ప్రధానికి మంత్రి వెంకట్రామారెడ్డి లేఖ

హైదరాబాదు, అక్టోబరు 30: భారత అధినివేశ ప్రభుత్వంతో యథాతథపు ఒడంబడిక విషయమై నిజాం సంస్థానం తరఫున రాయబారాలు సాగించే నిమిత్తం నవాబుగారు ఏర్పాటు చేసిన కొత్త ప్రతినిధివర్గం రేపు ఢిల్లీ బయలుదేరుతున్నది. ఈ ప్రతినిధి వర్గానికి పోలీసు, సమాచారశాఖ మంత్రి మొయిన్ నవాజ్ జంగ్‌గారు నాయకుడు. వాణిజ్య పరిశ్రమ, శాఖల మంత్రి అబ్దుల్ రహీముగారు, సప్లయిశాఖమంత్రి పింగళి వెంకట్రామా రెడ్డిగారూ ప్రతినిధి వర్గసభ్యులు.

హైదరాబాదు ప్రభుత్వం నేడు వెల్లడించిన ప్రకటనవల్ల ఈ విషయాలు తెలుస్తున్నవి.

అయితే పింగళి వెంకట్రామారెడ్డి గారు ప్రతినిధివర్గంలో పనిచేయడానికి తన అశక్తతను తెలుపుతూ, ప్రతినిధి వర్గంనుండి తనను తప్పించవలసిందిగా కోరుతూ ప్రధానికి జాబు వ్రాసినట్లు తెలుస్తున్నది. వెంకట్రామారెడ్డిగారు స్వతంత్ర అభ్యుదయ పక్షనాయకుడు. ఆ పక్షంచేసిన తీర్మానాన్ని పురస్కరించుకొని హైదరాబాదు ప్రధానికి పైవిధంగా వ్రాసినట్లు తెలుస్తున్నది. ఆ లేఖలో శ్రీ వెంకట్రామారెడ్డిగారు ఇంకా ఈవిధంగా వ్రాశారని వినవస్తున్నది.

"ఈ తరుణంలో రాయబార వర్గాన్ని మార్చడం మంచిదిగాదు. ఈ మార్పువల్ల భారతప్రభుత్వంతో జరిపే రాయబారాలు నిష్ఫలం కావచ్చు. అసలు వ్యవహారమే చెడవచ్చు, లేదా అలా కాకపోయినా రాయబారాలు సంక్షిప్తంగా సాగడానికి ఈ మార్పు ఆటంకాలు కల్పించవచ్చును అందువల్ల కొత్త ఆదేశాలతో పాత ప్రతినిధివర్గాన్నే పంపడం సముచితమైనపని."

ఈ లేఖను ప్రధాని మహాఘనతవహించిన నిజాం నవాబుగారికి పంపినారు. నవాబుగారి అభిప్రాయం కొరకు నిరీక్షిస్తున్నారు. శేపటి లోగా సమాధానంరాని పక్షంలో వెంకట్రామా రెడ్డిగారు ఢిల్లీ వెళ్తారు.

ఆమార్పువల్ల ఈవారం కరాచీవెళ్లి పాకిస్తాన్ ప్రభుత్వంతో వ్యాపార ఒడంబడిక, ప్రధానంగా ఆహారవస్తువుల సప్లయి విషయమై సంప్రతింపులు జరుపవలసిన నిజాం రాయబారవర్గం ప్రయాణం ప్రస్తుతానికి వాయిదాపడినట్లు తెలుస్తున్నది. కాని త్వరలోనే హైదరాబాదు రాయబారవర్గం ఒకటి కరాచీ వెళ్ళగలదు. పాకిస్తాన్‌తో ఒక యథార్థపు ఒడంబడికను చేసుకోవాలని నిజాం నవాబుగారు కొంతకాలంగా అనుకుంటున్నారు. ఇత్తేహాదుల్ ముస్లిమీన్ ప్రతినిధి ఈ మధ్యనే కరాచీపోయి పాకిస్తాన్ ప్రతినిధులతో సంప్రతింపులు జరిపి తిరిగివచ్చారు. వీరు నవాబుగారిని కలుసుకొని సంప్రతించిన మీదటనే పరిస్థితులలో ఈమార్పు వచ్చినట్లు తెలుస్తున్నది.

నవాబుగారికముందు ఏంచేస్తారు. ఆ ప్రశ్నకు సరియైన సమాధానం లభించడం లేదు. కాని పాకిస్తాన్‌తో యథాతథపు ఒడంబడిక చేసుకొనే విషయంలో త్వరలో నవాబుగారు తగినచర్య తీసుకుంటారని అభిజ్ఞులు అంటున్నారు. అయితే ఈ ఒడంబడికవల్ల హైదరాబాదుకు అట్టే ప్రయోజనం ఉండదని, భౌగోళికంగా నిజాం సంస్థానం చాలా ఇరుకున పడిపోయిందని పలువురు భావిస్తున్నారు. పాకిస్తాన్-హైదరాబాద్ రాకపోకలు నిరాఘాటంగా సాగడం కష్టం. ఇండియా పాకిస్తాన్ ఒడంబడిక ననుసరించి కరాచీనుండి హైదరాబాదుకు విమానాలు రావచ్చును. కాని హైదరాబాదు విమానాలు కరాచీ వెళ్లేందుకు వీలులేదు. పైగా నిజాంప్రభుత్వం మారిపోయి యథాతథపు ఒడంబడిక కుదరని పక్షంలో పాకిస్తాన్ నుండి హైదరాబాదుకు విమానాల పోకడ భారత ప్రభుత్వం అరికట్టవచ్చును. ఇంతేకాక ఈవారం సరిహద్దులలో ఘర్షణలు జరుగవచ్చును.

ఈ కొత్త ప్రతినిధివర్గం ఢిల్లీ తీసుకుపోతున్న ఒడంబడిక ముసాయిదా కొత్తదిగాదు. ఈ సకటి ప్రతినిధివర్గం ఇదే ముసాయిదాతో వెళ్లి భారతప్రభుత్వం తిరస్కరించినందున, ఆ ముసాయిదాను బుట్టదాఖలు చేసి క్రొత్త ముసాయిదాను తయారుచేయవలసివచ్చినది. బ్రిటీషువారి స్వదేశ రాజ్యాలలో తన ప్రత్యేక రాయబారులను నియమించుకోవడానికి హైదరాబాదు ప్రభుత్వానికి హక్కు, అధికారం ఉండాలని ముసాయిదా కోరుతున్నది. భారతప్రభుత్వం ఒడంబడికను తిరస్కరించితే నిజాం ప్రభుత్వం ఏం చేస్తుందో జోస్యం చెప్పడం సాధ్యంగాదు.

లార్డు మౌంటుబాటన్ రాకుమారి వివాహానికి నవంబరు 15, 16 తేదీల్లో లండన్ వెళ్తారు. ఆలోపుగా ఈ వ్యవహారం పరిష్కారం కావలసివుంటుంది. హైదరాబాదు సంప్రతింపులలో లార్డు మౌంటుబాటన్ స్వయంగా పాల్గొంటున్నారు. రాజగోపాలాచారిగారు గవర్నరు జనరల్ అయితే హైదరాబాదుతో వారితో రాయబారాలు జరపడం కష్టం కావచ్చును. కాని భారతప్రభుత్వవిధానం హైదరాబాదువిషయంలో సుస్పష్టమే.

హైదరాబాదు ప్రతినిధివర్గ నాయకుడు నవాబ్ మొయిన్ నవాజ్ జంగ్ గారు తమ రాయబారాలన్నింటిని వివరిస్తూ పత్రికలో ఒక ప్రకటనచేశారు. ఆ ప్రకటనలో వారీ క్రింది విషయాలు తెలియజేశారు. భారత ప్రభుత్వంతో గౌరవప్రదమైన ఒడంబడికను రావాలనే నిజాం నవాబుగారున్నూ, వారి ప్రభుత్వమున్నూ గాఢంగా వాంఛిస్తున్నది. భారతప్రభుత్వంతో కుదిరిన ఏ సమాధానమైనప్పటికీనీ ఇది హైదరాబాద్ అనుసరిస్తున్న స్వతంత్రవిధానానికీ, సంస్థాన సమగ్రత్వాన్ని కాపాడడానికి తగి ఉండాలి. మరి గ త్యంతరం కూర్పడం సాధ్యంగాదని హైదరాబాదు ప్రభుత్వం గ్రహించింది. ఇండియన్ యూనియన్‌తోనూ, పాకిస్తాన్‌తోనూ సత్సంబంధములను ఏర్పాటు చేసుకోవాలని హైదరాబాదు సంకల్పం. ప్రస్తుతపు పరిపాలనా ఏర్పాట్లలో ప్రధానంగా రక్షణ, రవాణా, విదేశీ వ్యవహారాల్లో భారతప్రభుత్వంతో సహకరించడానికి హైదరాబాద్ సిద్ధంగా ఉన్నది.

"ఈ ప్రతినిధివర్గం శుక్రవారం ఉదయం ఢిల్లీ వెళుతున్నది. మహాఘనతవహించిన నిజాం నవాబుగారి సంపూర్ణామోదమును పొందినట్టి ముసాయిదాతోనే ప్రతినిధివర్గం ఢిల్లీ పోతున్నది. స్వల్పమార్పులు ఏవైనా అవసరం అయితే రాయబారవర్గం ఢిల్లీ ద్వారాగాని, టెలిఫోను ద్వారా గాని నవాబుగారితో సంప్రదిస్తుంది. ప్రధానమైన మార్పులేమైనా జరుగవలసివస్తే మాత్రం ప్రతినిధివర్గం హైదరాబాదువచ్చి ప్రభుత్వంతో నవాబుగారితో సంప్రదింపులు జరుపవలసి ఉంటుంది."

తమ ప్రతినిధివర్గమునకు హైదరాబాదులోని అందరిమద్దతూ ఉందనీ, సంస్థానంలోని రెండు ప్రధానవర్గాల ప్రతినిధులూ తమ ప్రతినిధివర్గంలో ఉన్నారనీ, హైదరాబాదు సంస్కృతి సంప్రదాయాలను, ప్రజల ఆశయాలననుసరించి భారతప్రభుత్వంతో సంప్రదించడానికి తమ ప్రతినిధివర్గం అన్నివిధాలా అర్హతకలిగిఉందని వీరి ప్రకటనలో చెప్పారు.

ఛటారీ నవాబుగారి రాజీనామా

ప్రధాన మంత్రిపదవికి ఛటారీ నవాబుగారు ఇచ్చిన రాజీనామాను నిజాం నవాబుగారు అంగీకరించారు. అసలు ఛటారీ నవాబుగారు ప్రాణాపాయ జబ్బుచేసి కొంతకాలం క్రితం హైదరాబాదు రాయబారవర్గ విధానాన్ని ఇత్తేహాదుల్ ముస్లిమీన్ విమర్శించిన నప్పుడే ఛటారినవాబుగారు తమ పదవికి రాజీనామా నిచ్చారు. అప్పుడు వీరితో పాటు నవాబ్ అలీ యావర్ జంగ్ గారున్నూ, సర్ వాల్టర్ మాంక్టన్ గారున్నూ రాజీనామాలు ఇచ్చినట్లు తెలుస్తున్నది. కాని అప్పట్లో ఛటారీ, మాంక్టన్, గార్లలో తమకు విశ్వాసం ఉందనీ, రాయబారాలు సాగింప వలసిందని నిజాం నవాబుగారు ప్రకటించారు. ఆ సందర్భంలో నవాబు అలీ యావర్ జంగ్ గారి సంగతి ఏమీ చెప్పలేదు.

ఛటారీ నవాబుగారు నవంబరు 1 వ తేదీ శనివారం వెళ్లిపోతారు. మంత్రివర్గ ఉపాధ్యక్షుడుగా ఉన్న నవాబ్ సర్ మెహదీయార్ జంగ్ బహదూర్ గారికే ఛటారీ నవాబుగారు చార్జీ అప్పగిస్తారు. కొత్త ప్రధాని నియమింపబడేంతవరకు వీరే ఆపని చూస్తూ ఉంటారు. తాత్కాలికంగా ఒక స్థానికుణ్ణే ప్రధానిగా నియమిస్తారని తెలుస్తున్నది.

మంత్రివర్గ పునర్నిర్మాణం గురించి త్వరలోనే ఒక అధికార ప్రకటన జరుగుతుంది. ఇందులో మంత్రివర్గ విస్తరణ, ప్రధాన రాజకీయ పక్షనాయకులను ఈ కొత్త మంత్రివర్గంలో స్థానం ఇవ్వడం గురించి ప్రభుత్వ వైఖరి వివరింపబడగలదు.

మాంక్టన్ బొంబాయి రాక

నిజాం ప్రభుత్వానికి రాజ్యాంగ సలహాదారుగా పనిచేస్తున్న సర్ వాల్టర్ మాంక్టన్ గారు ఢిల్లీ నుండి సమీపకాలంలో గురువారం బొంబాయి వచ్చారు. ఇత్తేహాదుల్ ముస్లిమీన్ వారి బొత్తిగా లొంగిపోయిన నవాబుగారు మాంక్టన్, సుల్తాన్, అహమ్మద్ ఛటారీ నవాబుగార్లు చేసుకుంటువచ్చిన ఒడంబడికను లోగడ ఇచ్చియుండిన ఆమోదాన్ని ఉపసంహరించుకొన్నందున మాంక్టన్ గారు ఇంత త్వరగా నిజాం పదవి రాజీనామా జరిగింది. అయితే మీదుపట్టుకే హైదరాబాదు రాజ్యాంగ సలహాదారుగానే ఉంటారు.

సర్ సుల్తాన్ అహమ్మద్, సర్ వాల్టర్ మాంక్టన్ గారు హైదరాబాదు నుండి బొంబాయి పోయే ముందు వీరి గౌరవార్థం ఛటారీ నవాబుగారు విందుచేశారు.

మాంక్టన్, సుల్తాన్ అహ్మదుగార్ల ప్రయాణం

హైదరాబాద్, అక్టోబరు 30. నిజాం నవాబుగారికి రాజ్యాంగ సలహాదారుగా ఉండిన సర్ వాల్టర్ మాంక్టన్ లండన్ వెళ్లిపోతూ నేడు బొంబాయి వెళ్లారు.

భారత ప్రభుత్వంతో జరిగిన సంప్రతింపులలో నిజాం సంస్థానం తరఫున పాల్గొన్న సర్ సుల్తాన్ అహమ్మద్ గారు కూడ ఢిల్లీ వెళ్లిపోయారు.

వీరికి విమానాశ్రయంవద్ద ప్రధాని, రవాణాశాఖమంత్రి తదితరులు వీడ్కోలిచ్చారు.

వీరిక్కడనుంచి వెళ్లిపోయే ముందు నవాబుగారిని కలుసుకొని, పరిస్థితులలో వచ్చిన మార్పు యెడల ఆశ్చర్యం కనబర్చినట్లు చెప్పుకొంటున్నారు. తాము వాయిదాలు పెట్టకపోయినట్లయితే, భారతనిజాం ప్రభుత్వాలు గౌరవప్రదమయిన పరిష్కారం కుదిరేదనీ, అనుకూలంగా సంప్రదింపులు జరగడానికి ఉండేవనీ, కాని ఆయాచోట్ల ప్రభుత్వాలకు ఈ అనివార్య ఆటంకాలు కలిగించారనీ కూడా వారు నవాబుగారికి చెప్పినట్లు.

వీరు లండన్ వెళ్లిపోయేముందు పాకిస్తాన్ గవర్నరు జనరల్ జిన్నా గారిని కూడా కలుసుకుంటారు.

ఔరంగాబాద్‌లో విద్యార్థుల సమ్మె

ఔరంగాబాద్, అక్టోబరు 30: స్థానిక ఉస్మానియా కాలేజి మొదలైన విద్యా సంస్థలవిద్యార్థులు సమ్మె, నిజాం ప్రభుత్వం భారత ప్రభుత్వంతో సంప్రతింపులు జరుపుతున్నందుకు అనుకూలంగా సమ్మె చేశారు. నిజాం సంస్థానం స్వతంత్రంగా ఉండాలని నినాదాలు చేస్తూ పెద్ద ఊరేగింపు జరిపారు. మిస్లాలు, లెక్చరర్లు, అధ్యాపకులు కూడా ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

హైదరాబాదు ప్రజాపోరాటము

వివిధరాష్ట్రీయకాంగ్రెసుకమిటీలవారిసమావేశం

పూనా, అక్టోబరు 30: ఇండియా కేంద్ర ప్రభుత్వమువారితో హైదరాబాదు పరిస్థితులను చర్చించేందుకున్నూ, హైదరాబాదు సంస్థాన కాంగ్రెసువారు ఆరంభించినపోరాటాన్ని ఆదరించేట్లుగా చేయడానికిన్నీ, బొంబాయి, మద్రాసు, మధ్యరాష్ట్రాల కాంగ్రెసు నాయకులు త్వరలో ఢిల్లీకి రాయబారము వెళ్తారు. ఆయారాష్ట్రీయ కాంగ్రెసుకమిటీల ప్రతినిధులు ఈమధ్య సమావేశమై బొంబాయి, మదరాసు, మధ్యరాష్ట్రాల ప్రముఖుల వారివద్దకు రాయబారము వెళ్తారు. ఈ రోజున పూనాలో బొంబాయి, మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రదేశాల రాష్ట్రీయ కాంగ్రెసుకమిటీల ప్రతినిధులున్నూ, మధ్యరాష్ట్ర బీరారు, మైసూరు, హైదరాబాదు కాంగ్రెసుకమిటీలవారి ప్రతినిధులున్నూ యస్. కె. పాటిల్ అధ్యక్షతన సమావేశము అయి ఈ నిర్ణయము చేసినారు. హైదరాబాదుసంస్థానకాంగ్రెసువారు ఆరంభించిన పోరాటము జయప్రదము అయ్యేటందుకు మార్గాలనన్వేషించినారు.

కేంద్ర ప్రభుత్వమువారి దగ్గరకు రాయబారము వెళ్లేటందుకు ఈ దిగువ వారిని రాయబారవర్గముగా నియమించినారు. (1) బొంబాయి రాష్ట్రీయకాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు యస్. కె. పాటిల్ (2) ఆంధ్రరాష్ట్రీయకాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు ఆచార్య ఎన్. జి. రంగా (3) కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్షుడు యస్. నిజలింగప్ప (4) మహారాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శంకరరావు దేవ్ (5) నాగపూరుకాంగ్రెసు అధ్యక్షుడు పూనంచంద్ రాంకా (6) హైదరాబాదు సంస్థాన కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు డి. జి. బిందు (7) విదర్భ రాష్ట్రీయకాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు బ్రిజలాల్ బియాని. ఈ రాయబారవర్గానికి బ్రిజలాల్ బియాని కార్యదర్శిగా ఉంటారు.

ఈనాటి సమావేశాన్ని మహారాష్ట్ర కాంగ్రెసు కమిటీవారు ఏర్పాటుచేసినారు. ఈ రాయబారవర్గాన్ని నియమించడమే కాకుండా హైదరాబాద్ సంస్థానములో స్వాతంత్ర్య పోరాటము జయప్రదము అయ్యేటట్లు చేయడానికి ఆ యారాష్ట్రీయకాంగ్రెసు కమిటీలవారితో ఒక కేంద్రసంఘాన్ని కూడా ఏర్పాటు చేసినారు. ఈ రోజు సమావేశానికి వివిధ రాష్ట్రీయకాంగ్రెసు కమిటీల సభ్యులు పెద్దసంఖ్యలో హాజరయినారు. హైదరాబాదు పరిస్థితిని గురించి చర్చించింది.

హైదరాబాదు సంస్థానములో పోరాటము ఆరంభమైనప్పటినుండి ఇంత వరకున్నూ జరిగిన దానిని సురించిన్నీ, ఆయారాష్ట్రీయ కాంగ్రెసు కమిటీల వారు ఇస్తున్న సహాయమునుగురించిన్నీ హైదరాబాద్ సంస్థాన కాంగ్రెసువారు సమగ్రముగా వివరించారు. హైదరాబాదు సంస్థాన కాంగ్రెసు సమ్మర్ధతతో డి. జి. బిందు వివరించి చెప్పినట్లుగా తెలియవచ్చింది. హైదరాబాదులో జరుగుతున్న విద్యార్థుల ఆందోళనను, సత్యాగ్రహాన్ని గురించి వారు తెలియజేశారు. దిగువ వారి ప్రసంగాలను బట్టి హైదరాబాదు ప్రజలు ఇందుకు పోరాటాన్ని సాగించి మహా

కార్యముగా చేసినారు. ఆ ప్రసంగాలలో హైదరాబాద్ ప్రజలను 7 రాష్ట్రీయ కాంగ్రెసు కమిటీలవారు అభినందిస్తూ ఈరోజు సమావేశము అయిన వివిధ రాష్ట్రీయ కాంగ్రెసు కమిటీల ప్రతినిధులున్నూ ఒక తీర్మానము చేసినారు. హైదరాబాద్ సంస్థాన కాంగ్రెసు వారు ఆరంభించిన పోరాటాన్ని హృదయపూర్వకముగా ఇండియన్ యూనియన్ ప్రజలతరఫున ఈసమావేశము వారు ఆమోదిస్తూ అన్నిటుగా కూడా జయప్రదము కావాలని ఉద్బోధించినారు.

ఈదిగువ ముఖ్య షరతులు ప్రజలకు లభ్యము అయినప్పుడే హైదరాబాద్ పోరాటం ఆగిపోతుంది అనిన్నీ తీర్మానములో తెలియచేసినారు. (1) హైదరాబాద్ సంస్థానము ఇండియన్ యూనియన్‌లో చేరవలెను. (2) ఆయోగ్యపద్ధతుల ప్రజాభిప్రాయాన్ని వెలిబుచ్చుట ద్వారా తెలుసుకోవలెను. (3) సంస్థానములో బాధ్యతాయుత పరిపాలనను నెలకొల్పవలెను. (4) వయోజనులందరున్నూ ఎన్నుకొనే ప్రతినిధులతో రాజ్యాంగనిర్మాణ పరిషత్తును వెంటనే ఏర్పాటు చేయవలెను.

"ఈ పోరాటము ముఖ్యముగా హైదరాబాద్ ప్రజలకు సంబంధించినదే అయినప్పటికిన్నీ, తోసివేయడానికి వీలులేని అనేక పెద్ద సమస్యలు ఈ పోరాటములో ఇమిడి ఉన్నవని ఈ సమావేశమువారు అభిప్రాయపడుచున్నారు.

స్వతంత్రమయిన దేశములో మధ్యభాగాన ఫాసిస్టు పద్ధతులతో నిరంకుశపరిపాలన సాగినందువల్ల ఇండియన్ యూనియన్ సమగ్రతకున్నూ శాంతికిన్నీ చాలా తీవ్రమయిన ప్రమాదహేతువు అవుతుంది. అంతేకాకుండా హైదరాబాద్ ప్రజల పురోగమనానికిన్నీ శాంతికిన్నీ నిరంతరమూ అంతరాయము అవుతుంది.

హైదరాబాద్‌లో అవలంబించిన ఘోరరాక్షస పద్ధతిని నిరసిస్తూ "హైదరాబాద్ ప్రజలు ఈ పరీక్షా సమయాన అసమాన శౌర్యముతో ధైర్యముతో అన్ని బాధలనూ ఎదుర్కొనవలెను. పోరాటము జయప్రదము అయ్యేటందుకు హైదరాబాద్ ప్రజలు అవలంబించే చర్యలకు అన్నిటికీ ఇండియన్ యూనియన్ ప్రజలు అందరున్నూ ఆహ్లాదిపాలని కమ్యునిలెను" అని తీర్మానములో హైదరాబాద్ ప్రజలకు విజ్ఞాపనము చేసినారు. "హైదరాబాద్ వారి కార్యక్రమము అయింది. అందువల్ల నారికి జయముకల్పదు అనిన్నీ తీర్మానములో ఉంది.

ఈ సమావేశము అయిదుగంటలసేపు జరిగింది. హైదరాబాద్ ప్రజాపోరాటాన్ని అన్ని దృక్పథాలనుంచిన్నీ చర్చించి ఇక ముందు జరుగవలసిన దానిని గురించి ఒక పథకము తయారుచేసినట్లు సమావేశానికి అధ్యక్షత వహించిన యస్. కె. పాటిల్ పత్రికా విలేఖరులతో చెప్పినారు.

అమర్‌నాథ్ కు 228 పరుగులు

మెల్‌బోర్న్, అక్టోబరు 30: ఈ రోజ ఇండియా క్రికెట్ దళపు కెప్టెన్ లాలా అమర్‌నాథ్ 228 పరుగులు చేశారు. అమర్‌నాథ్ 200 పరుగులను పూర్తి చేయంగానే ప్రేక్షకులంతా ఉత్సాహంతో జయజయధ్వానాలు చేశారు. ఈ పర్యటనలో 200 పూర్తి చేసినది భారతీయుల్లో కెల్లా మొదటివాడు అమర్‌నాథ్. ఈ 228 ని పూర్తి చేసేందుకు అమర్‌నాథ్ 5 గంటల 15 నిమిషాలు పట్టింది.

నిన్నటిరోజు అమర్‌నాథ్ 103 పరుగులు చేశాడు. ఈ రోజ ఆరకు సి. ఎస్. నాయుడుని సహచరుడిగా పెట్టుకుని 80 నిమిషాల్లో 100 పరుగులు చేశాడు. అంటే ఒక్కొక్క పరుగుకు ఒక నిమిషం కూడా పట్టలేదన్నమాట. నాయుడు 58 పరుగులను చేశాడు. అందులో ఒక "సిక్సర్" (6 పరుగులవచ్చేట్లు సరిహద్దులు దాటను) ఒకే దెబ్బతో కొట్టటం) ఒక కొట్టాడు.

రంగాచారి బౌలు బంతివిసురుతూ తగలకుండా అపటం చేత అవుటు అయినాడు. ఇరాని పరుగులు చేస్తుండగా రన్ అవుట్ అయినాడు మొత్తం ఇండియాకు ఈ మొదటి ఇన్నింగ్సులో 403 పరుగులు వచ్చినవి.

అమర్‌నాథ్ అవుటు కాలేదు.

గుంటూరు విద్యార్థుల సమ్మె

గుంటూరు, అక్టోబరు 30: విద్యార్థులు నిన్న ప్రారంభించిన సమ్మె పర్యవసానంగా ఎ. సి. కాలేజి మూసివేశారనీ, ఆంధ్రదేశంలోని విద్యార్థులంతా నవంబరు 3 న సానుభూతి సభలుజరిపి, కాలేజీ తెరవాలనీ, వెళ్లగొట్టిన విద్యార్థులను తిరిగి చేర్చుకోవాలనీ తీర్మానాలు చేయవలెనని రాష్ట్రీయవిద్యార్థి కాంగ్రెసు కార్యదర్శి కోరుతున్నారు.

కాశ్మీర్‌పై ఇండియా ప్రభుత్వ ప్రకటన

[illegible]

బ్రిటిష్ ప్రభుత్వ శ్రద్ధ

[illegible]

కాందిశీకుల మహాప్రస్థానం

[illegible]

జిన్నా విలాపం

[illegible]

కాశ్మీర్‌లో పోరాటం

[illegible]

జిన్నా ప్రభుత్వ ప్రకటన

[illegible]

మంచూరియా రాజధానికై తీవ్రయుద్ధం

నాన్‌కింగ్, అక్టోబరు 30: మంచూరియా రాజధాని చాంగ్ చున్ పరిసరాల్లో ప్రచండ యుద్ధం సాగుతూంది. కమ్యూనిస్టు దాడులను ఎదిరించడానికి అక్కడున్న ప్రభుత్వ సేనలకు సహాయంగా విమానాలపై అదనపు సేనను పంపినారు. ఈ సహాయ దళాలు పట్నం చేరకుండా చేయడానికి కమ్యూనిస్టు సేనలు విమానాశ్రయాన్ని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. [illegible]

[illegible]

నోటీసు

ఆయిలు మిల్లు ప్రయివేటుగా అద్దెకు గాని యివ్వబడును.

[illegible]

14-11-47 [illegible]

ఘోలిమ్ళ్ నారాయణరావు.
ఈ. గోవిందరావు.

26-10-47 [illegible]

గంట మార్కు నస్యము నకు [illegible]

1914

[illegible] అండ్ కంపెనీ.

[illegible]

శ్రీ [illegible] 14" × 4½" [illegible]

Western Manufacturing Co.
P. O. Box 1280, Bombay.

[illegible]

Western Manufacturing Co.,
P. O. Box 1280, Bombay.

[illegible]

[illegible]

COLOUR MATCHES

(SHIVAJI MARK)

FOR DEEPAVALI

No. 1 — Rs. 0-6-0 Per Doz.
Do — Rs. 4-4-0 Per Gross.
No. 2 — Rs. 4-2-0 Per Gross.

SIMHAN'S CHAIN STORES,
153, Krishnappa Naicken Agraharam, G. T., MADRAS.

శ్రీ విజయా మిల్సు లిమిటెడ్,

[illegible]

A 1 [illegible]

Prakash Chemicals, Chalapuram, Malabar.

నా కవిత్వం గాని [illegible]

[illegible]

నోటీసు

[illegible] 3-11-47 [illegible]

1. [illegible] 158.132
2. [illegible] 12.80
3. [illegible] 177 [illegible] 27.108

షరతులు

(1) [illegible] 100/- [illegible] Maidos & Co., [illegible]
(2) [illegible]
(3) [illegible] 10-11-47 [illegible]
(4) [illegible]

29-10-47. [illegible]

[illegible]

ఉంగరములు

[illegible] 675/- [illegible] 700/- [illegible] 425/- [illegible]

[illegible] 875/- [illegible] & 10 [illegible] 625/- [illegible] & 2 [illegible] 885/-

22 [illegible] 60/- [illegible]

9 [illegible] 65/- 16 [illegible] 115/- 18 [illegible] 135/-

P. ORR & SONS, LTD.
MADRAS

[illegible]

పరిష్కారచట్టం

శాసనసభలో ప్రశ్నోత్తరాలు

[illegible] 1947 [illegible]

[illegible] 1700 [illegible]

[illegible]

[illegible]

మద్రాసు హ్యాండ్లూం వీవర్సు ప్రావిన్షియల్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్.

6-ఏ వుడ్సురోడ్డు, మౌంట్‌రోడ్డు, మదరాసు. 2.

కావలెను

[illegible]

2 [illegible]

3 [illegible] 500 [illegible] 1000/- [illegible]

4. [illegible]

5 [illegible]

6. [illegible]

7. [illegible]

8 [illegible]

9 [illegible]

10. [illegible]

11 [illegible]

12 [illegible]

13. [illegible]

ఏ. డి. బాలసుందర మొదలియార్,
బిజినెస్ మేనేజరు.

మద్రాసు రాష్ట్రీయ, పంక్తు, కూరగాయల వర్తకుల, కమిషన్ ఏజంట్ల సంఘము,
2/22, బందరువీధి, మద్రాసు 1.

[illegible]

[illegible]

[illegible] S. I. R. Ref: T. G. No 1172 Genl. dated 16-10-47 and M. & S. M. Ry. T/2400/VII dated 16-10-47 [illegible]

[illegible]

(సం) ఎస్. [illegible] మొదలియార్,
[illegible]

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7 Thambu Chetty Street, G. T. Madras